అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సింగరేణి ఆర్జీ-3 జీఎం

సంక్షేమానికి సింగరేణి పెద్దపీట

ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు

రామగిరి, జూన్ 27: సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. గురువారం వివిధ ప్రారంభోత్సవాల్లో యన ముఖ్యతిథిగ పాల్గొన్నారు. స్థానిక సెంటినరీకాలనీలోని పబ్లిక్ పార్కు వద్ద సుమారు రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన సామూహిక మూత్రశాలలు, సుమారు రూ.25లక్షలతో నిర్మించిన ఓపెన్ స్టేజ్, జీఎం కార్యాలయం ముందు రూ.4లక్షలతో నిర్మించిన సెక్యూరిటీ గార్డు చెక్‌పోస్టును, అలాగే జీడీకే-10 గని సమీపంలో నిర్మించిన 33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి సంక్షేమానికి ఎప్పుడూ వెనుకాడదని, సెంటినరీకాలనీలో నిర్మించిన విశాలమైన వేదిక, పబ్లిక్ పార్కును అందరు ఉపయోగించుకోవాలని తెలిపారు. అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, పీఓ రాధాకృష్ణ, సివిల్ డీజీఎం పద్మరాజు, పీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి,ఎస్ఓ లక్ష్మీ నారాయణ, ఇతర అధికారులు ఉన్నారు.

మహిళా శక్తి కేంద్రాన్ని సందర్శించిన డీఆర్డీవో

ఓదెల: కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న డీఆర్డీవో

ఓదెల, జూన్ 27: ఓదెలలోని సెర్ప్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి సెంటర్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ గురువారం సందర్శించారు. ఇక్కడ మహిళలు టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. వారిని శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. టైలరింగ్ నేర్చుకోవడం వలన మహిళలు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. అలాగే కనగర్తి, ఓదెలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మహిళా శక్తి ద్వారా పంపిణీ చేసిన విద్యార్థుల యూనిఫాంల గురించి విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. నాంపాని పల్లి గ్రామానికి మంజూరై మీసేవ కేంద్రం బిల్డింగ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుపతి, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి, ఏపీఎం లతామంగేశ్వరి, సీసీ మారేళ్ల శ్రీనివాస్, ఒజ్జె కొమురయ్య, దొడ్డె విజయ, ఈసీ శ్వేత, టీఏ జనార్దన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కొలనూర్‌లో మడేలయ్య ఉత్సవాలు

కొలనూర్‌లో మడేలయ్య దేవాలయానికి వెళ్తున్న రజకులు

ఓదెల, జూన్ 27: కొలనూర్‌లో రజకులు తమ కులదైవం మడేలయ్య ఉత్సవాలను గురువారం నిర్వహించారు. ఏటా వర్షాకాలం ప్రారంభంలో మడేలయ్యకు రజకులు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. గ్రామం నుంచి డప్పు చప్పుళ్లు, నృత్యాలతో మడేలయ్య దేవాలయం వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు. ముందుగా గ్రామదేవతలకు పూజలు చేసి, ఊర చెరువు కట్టపైన ఉన్న మడేలయ్య ఆలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి నీటితో కళ కళలాడాలని వేడుకున్నారు. అలాగే తమ కుటుంబాలను సల్లంగా చూడాలని కుల దేవుడిని వేడుకున్నారు. ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లా మనోహర్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రజక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి కుమార్, రజక సంఘ నాయకులు కొల్లూరి శంకరయ్య, కొల్లూరి మధునయ్య, కొల్లూరి చందు, రాజేశం, శంకరయ్య, అంతగిరి కొమురయ్య, ఎనగందుల గోపాల్, తోటపల్లి కుమార్, కొల్లూరి శ్రీనివాస్, దుర్మేటి తిరుపతి, తోటపల్లి రాజు, లక్ష్మణ్, కొల్లూరి మధు పాల్గొన్నారు.

యాదవ సంఘం కార్యవర్గం

కమాన్‌పూర్, జూన్ 27: కమాన్‌పూర్ యాదవ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గెల్లు లింగయ్య, ఉపాధ్యక్షులుగా బోదన రాజయ్య, కోశాధికారిగా మనక స్వామి, సభ్యులుగా మల్లేశ్ యాదవ్, అర్జయ్య ఎన్నికయ్యారు. నూతన కమిటీకి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- జూలై నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టరేట్‌లో కార్యాలయాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి, జూన్27: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. విద్యాశాఖపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం సమీక్షించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, అందుబాటులో సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, తొలిమెట్టు కార్యక్రమాల అమలు తదితర అంశాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు జూలై మొదటి వారంలో బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలి మెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. పిల్లలకు ప్రతి రోజూ చదవడం, రాయడం వంటి అభ్యాసనాలు చేయించాలని సూచించారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించాలన్నారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఎంఈవోలు, జీసీడీవో జీ కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

సమీకృత కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. గ్రంథాలయం, భోజనశాల గదులు, రికార్డు గది, పోస్టాఫీస్, ఎన్ఐసీ, క్రచ్ సెంటర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, రికార్డు రూములను కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతీ ప్రభుత్వ ఉత్తర్వు కాపీ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలన్నారు. భోజనశాల గదులు, గ్రంథాలయంలో తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. సెక్షన్ అధికారుల క్యాబిన్ వద్ద ఉద్యోగి పేరు, హోదాతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులున్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

రామగుండం సీపీ శ్రీనివాస్

ప్రశంసాపత్రం అందజేస్తున్న రామగుండం సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 27: దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినయం -2023పై కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి నిర్వహించిన నెల రోజుల శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో సీపీ మాట్లాడారు. జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమలోకి రానున్నాయని చెప్పారు. ప్రతీ పోలీసు అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెల పాటు శిక్షణ తరగతులు నిర్వహించామని చెప్పారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమని చెప్పారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు ఉంటుందన్నారు. శిక్షణలో బోధించిన ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు రాజేశ్, వినీత, సంతోష్, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ పీ వంశీకృష్ణ, బీ శ్రీనివాస్, కే రాము, ఏ సంతోష్, కే శ్రీనివాస్‌లకు సీపీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు ఉన్నారు.

రెస్క్యూ జీఎంకు సన్మానం

రామగిరి, జూన్ 27: సింగరేణి ఆర్జీ-3 రెస్క్యూ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా గురువారం ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు సన్మానించారు. వారు మాట్లాడుతూ సింగరేణిలో 37 యేళ్లు విధేయత, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఎస్ఓటు జీఎంలు రఘుపతి, సత్యనారాయణ, అధికారులు రాధాకృష్ణ, రాజేందర్, రమేశ్, వెంకటరమణ, శేఖర్‌బాబు తదితరులున్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

రామగిరి జూన్ 27 : నాగెపల్లి బేగంపేట ప్రధాన రహదారిలో నవాబ్‌పేట గ్రామం వద్ద గురువారం రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో నవాబ్‌పేట గ్రామానికి చెందిన సిద్ద నవీన్ తలకు తీవ్ర గాయమైంది. మంథని మండలం అడ్రి యాల గ్రామానికి చెందిన సాధుల శ్రీనివాస్‌కు తల, ముఖానికి తీవ్ర గాయాల య్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా చికిత్స కోసం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఎస్సీ వసతి గృహాల టెండర్లు ఖరారు

సీల్డ్ టెండర్ బాక్స్‌లను ఓపెన్ చేస్తున్న అధికారులు

పెద్దపల్లి, జూన్ 27: ఎస్సీ వసతిగృహాలకు సంబంధించి టెండర్లు ఖరారు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తెలిపారు. కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో ఎస్సీ వసతి గృహాలకు సంబంధించి పలు అంశాలపై దాఖలైన టెండర్లను గురువారం ఓపెన్ చేశారు. జిల్లాలోని ఎస్సీ వసతి గృహాలకు ఫుడ్ ప్రొవిజన్స్, కోడిగుడ్డు, చికెన్, పండ్లు, కూరగాయలు, స్వీపింగ్ శానిటేషన్, క్యాటరింగ్, డే అండ్ నైట్ వాచ్‌మెన్‌కు సంబంధించిన టెండర్లను టెండర్‌దారుల సమక్షంలో తెరిచి ఖరారు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ మేరాజ్ మహ్మద్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ జీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన శర్మ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాలకు..

మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో ఆహార పదార్థాల సరఫరా టెండర్లు ఖరారు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తెలిపారు. మైనారిటీ గురుకుల విద్యా సంస్థల్లో ఆహార పదార్థాల సరఫరాకు దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పండ్లు, కూరగాయలు, కోడి గుడ్డు/చికెన్ , కిరాణా సరుకులు, పాల సరఫరా కోసం గడువులోగా వచ్చిన టెండర్లను అదనపు కలెక్టర్, టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేసి ఖరారు చేశారు. పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ మేరాజ్ మహ్మద్, కే. సురేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారుస్తు మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ప్రీ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతీ అంగన్‌వాడీ పిల్లలకు రెండు జతల యూనిఫాంలు అందించనున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ పిల్లలకు గ్రే కలర్, రెడ్ కలర్‌లో ఏక రూప దుస్తులను ప్రభుత్వం డిజైన్ చేసిందన్నారు. జిల్లాకు ముందుగా గ్రే కలర్ యూనిఫామ్ బట్ట చేరిందన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 278 అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందన్నారు. వీటిలో 3547 మంది బాలురు, 3263 మంది బాలికలు ఉన్నారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టించనున్నట్లు వివరించారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

జ్యోతినగర్ : జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి రాజయ్య

జ్యోతినగర్, జూన్ 27:తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో నూతన విద్యా సంవత్సరానికి గాను నాల్గో తరగతిలో ప్రవేశాలకు ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో గురువారం రామగుండం మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంఈవో రాజయ్య పాల్గొని జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. పోటీల్లో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 29న జిల్లా కేంద్రం పెద్దపల్లి ఐటీఐ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి పోటీలు జరుగనున్నాయి. ఎంపికైనా విద్యార్థులు ఉదయం 9గంటలకు క్రీడా మైదానంలో రిపోర్టు చేయాల్సిందిగా వారు కోరారు. ఇక్కడ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, లక్ష్మణ్, శోభరాణి, మాధవి, సోమశేఖర్, జావిద్, రమాదేవి, తిరుపతి, ప్రకాశ్, రేణుకాదేవి, రమ్య ఉన్నారు.

ఎంపిక పోటీలు

జూలపల్లి, జూన్ 27 : జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎంఈవో కవిత ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలు ప్రారంభించారు. ఎంపిక చేసిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కాగా పోటీల్లో పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాల నుంచి ఎస్డీ అహ్మద్, అక్బర్‌అలీ ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేశ్ వెల్లడించారు. ఇక్కడ హెచ్ఎంలు లక్ష్మణ్, ప్రవీన్‌రెడ్డి, గడ్డం అనంతరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూలపల్లి : జూలపల్లి పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో కవిత

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపైచర్యలు తీసుకోవాలి

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 27: ధనార్జనే ధ్యేయంగా జిల్లాలో విచ్చలవిడిగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండీ వాజిద్ జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘించి నర్సరీ చదువుకు విద్యార్థికి రూ. 15వేలు వసూలు చేస్తూ, తాత్కాలికంగా బుక్‌స్టాల్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. నర్సరీ పాఠ్యపుస్తకాలకు రూ. 5వేల వరకు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనుమతి లేకున్నా ఐఐటీ పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయిస్తున్నారని, ఇప్పటికైనా ఆయా పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హుస్సేన్‌మియా రైతాంగానికి పరిష్కారం చూపాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జడ్పీటీసీ తిరుపతిరెడ్డి

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్, జూన్27: మండలంలోని హుస్సేన్‌మియా వాగు చివరి ఆయకట్టు రైతాంగానికి సాగు, తాగు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ కోయ శ్రీహర్షకు గురువారం వినతిపత్రం ఇచ్చినట్లు జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి తెలిపారు. హుస్సేన్‌మియా వాగును నమ్ముకొని నియోజకవర్గంలోని రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని, వాగు లోకి సాగునీరందక ఏటా సుమారు 35వేల ఎకరాల ఆకయట్టు యాసంగిలో ఎండిపోతున్నదని పేర్కొ న్నారు. రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎస్ఆర్ఎస్పీ, కాకతీయ కెనాల్, రేవెల్లె వద్ద ఎస్‌కేఎల్ ద్వారా జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ చెరువులోకి శాశ్వతంగా నీళ్లు విడుదల చేసి, ఆ చెరువు మత్తడి ద్వారా హుస్సేన్‌మియా వాగు నుంచి చివరి ఆయకట్టు ప్రాంతమైన కాల్వశ్రీరాంపూర్ కు సాగు నీరందే విదంగా చూడాలని కోరారు. అనంతరం కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కాల్వశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు ఉన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

పెద్దపల్లి టౌన్, జూన్ 27: పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని 6,7 వార్డుల్లో మున్సిపల్, ప్రభుత్వ అధికారులతో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 30కోట్ల పైచిలుకు నిధులతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీల నిర్మాణం కోసం త్వరలో టెండర్లు పిలిచి ఆగస్టు మొదటి వారంలో పనులు జరిగేలా చేస్తామన్నారు. ఇప్పటికే అమృత పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టన్ను పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. పట్టణంలో ఎక్కడ సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఏఈ, ప్రభుత్వ అధికారులు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం నేడు నిరాహార దీక్ష

కోల్‌సిటీ, జూన్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలనే డిమాండ్‌తో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక రోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ వేముల ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందనీ, దీనితో రాష్ట్రంలో దాదాపు 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు ఇతర హామీలు పొందాలన్నా రేషన్ కార్డు ప్రాథమికమనీ, రేషన్ కార్డులు లేక ఎంతోమంది పథకాలు లబ్ధి పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లేందుకు న్యూ ఇండియా పార్టీ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

గోదావరిఖని, జూన్ 27: రామగుండం సింగరేణి ఏరియా దవాఖానలో గురువారం హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖాన ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యశిబిరాన్ని ప్రారంభించగా వైద్యులు గైనకాలజిస్టు వైద్యురాలు శ్రావణికుమారి ఆధ్వర్యంలో వైద్యులు మహిళలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆర్జీ-1,2,3 ఏరియలో ముందుగా రిజిస్టర్ చేసుకున్న 100మందికి వైద్య పరీక్షలు జరిగాయి. ఇక్కడ ఆర్జీ-1 ఇన్‌చార్జి జీఎం బీ సైదులు, ఏరియా దవాఖాన డీవైసీఎంవో కిరణ్ రాజ్‌కుమార్, ఆర్జీ-1,2,3 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్, మాలతి సూర్యనారాయణ, అలివేలు సుధాకర్, ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజినీర్ డీ వెంకటేశ్వర్‌రావు, సివిల్ డీజీఎం వరప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు రంగు శ్రీను, డివై సీంవో డాక్టర్ అంబిక, హెల్త్ సూపర్‌వైజర్ డాక్టర్ సుమన్, డాక్టర్ కారం పద్మ, సంక్షేమాధికారి ఫిరోజ్‌ఖాన్, వైద్యులు ఉన్నారు.

ఇంటర్ టాపర్‌కు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 27: పట్టణంలోని 12వ డివిజన్‌కు చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని కన్నాపురం స్ఫూర్తిని పరీక్ష ఫలితాల్లో అత్యంత మార్కులు సాధించడంపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ దంపతులు గురువారం సన్మానించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ హెచ్ ఈసీలో స్ఫూర్తి ఇటీవల విడుదల చేసిన ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 500మార్కులను గాను 470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడపట్ల కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేసి శాలువతో సన్మానించారు.

'సుందరం' బీమా సదుపాయం

కమాన్‌పూర్, జూన్ 27: కమాన్‌పూర్ పంచాయతీకి సంబంధించి 14 మంది పారిశుధ్య కార్మికులకు జీవిత బీమా సదుపాయం సుందరం ఫౌండేషన్ సంస్థ ద్వారా వ్యవస్థాపకులు బోనాల వెంకటస్వామి కల్పించి వారికి గురువారం ఇన్సూరెన్సు బాండ్‌ను కమాన్‌పూర్ తహసీల్దార్ ద్వారా గురువారం స్థానిక జీపీ కార్యాలయం ఆవరణలో అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రూ.2లక్షల ప్రమాద బీమా సౌకర్యంతోపాటు అనారోగ్య పరిస్థితిలో వైద్య ఖర్చులకు కూడా ఆర్థిక సాయం ఈ ఇన్సురెన్సు సౌకర్యాలు ద్వారా అందుతుందన్నారు. కార్యక్రమంలో డీటీ సూదాటి కోటేశ్వరరావు, చింతపండు మధు, చాట్ల గట్టయ్య, ఫౌండేషన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

జూలపల్లి, జూన్ 27 : జూలపల్లిలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నల్ల మనోహర్‌రెడ్డి పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు వారిని సన్మానించారు. ఇక్కడ నాయకులు కూసి రాజయ్య, చొప్పరి నర్సయ్య, బత్తిని కొమురయ్య, కూసి కొమురయ్య, గనవేని మల్లయ్య, గనవేని చంద్రయ్య, చొప్పరి రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

మంథని, జూన్ 27: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సురేష్,